క్లుప్తంగా

ఏసీపీకి సన్మానం



హన్మకొండ: హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డిని హనుమకొండ గాంధీనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకటరాజిరెడ్డి, టీవీ టవర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి సన్మానించారు. బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారు ఏసీపీ దేవేందర్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మల్లారెడ్డి, ఢిల్లీ కమలాకర్‌రావు, రాజి రెడ్డి జనార్దన్ రెడ్డి సన్మానించిన వారిలో ఉన్నారు.

సీఐని కలిసిన మాల కుల సంక్షేమ సంఘం సభ్యులు



కాజీపేట: స్థానిక ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వై.సుధాకర్‌రెడ్డిని తేజోమాయి మాల కుల సంక్షేమ సంఘం నగర కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. సంఘం అధ్యక్షుడు మర్యాల కృష్ణ, బండి విజయ్‌కుమార్, పప్పుల గోవర్ధన్, సిహెచ్.కొమ్మాలు, కె.రాజమౌళి, బండి రాంచందర్, కె.మహేందర్ పాల్గొన్నారు.

గుమస్తాకు నిత్యావసర వస్తువుల అందజేత

వరంగల్: వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో గుమాస్తాగా పనిచేసే దేవులపల్లి శివమణి ఆటోలో ప్రయాణిస్తుండగా వెనక నుంచి కారు వచ్చి ఆటోను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న శివమణికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కూరగాయల మార్కెట్‌లోని తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మందులు ఇప్పించి 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులను ఆదివారం అందజేశారు. పరామర్శించిన వారిలో సంఘం నాయకులు బిట్ల కృష్ణ, ఎండి.అలీ, సూరయ్య, సామల రాజు, రంజిత్, హరీష్, ఓం ప్రకాష్, కంచి రాజు, సర్వర్, క్రాంతి, తదితరులు ఉన్నారు.

అట్టహాసంగా కెరీర్ పాయింట్ ఇగ్నైట్-24



కాజీపేట అర్బన్ : కెరీర్ పాయింట్ ఆధ్వర్యంలో ఆదివారం హంటర్‌రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో అట్టహాసంగా ఇగ్నైట్-24ను నిర్వహించారు. ఇంటర్, సీబీఎస్‌ఈ పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా ఇగ్నైట్-24లో పాల్గొని ఆటపాటలతో అలరించారు. ఒత్తిడి లేకుండా పరీక్షలను రాసి విజయాలను సాధించాలని న్యూరోఫిజిషియన్ రాజీవ్‌రంజన్ అన్నారు. కార్యక్రమంలో కెరీర్ పాయింట్ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ జూలపల్లి కరుణాకర్‌రావు, నిట్ సీఎస్‌ఈ హెచ్‌వోడీ బాలప్రకాష్ పాల్గొన్నారు.

కరసేవకుడికి సన్మానం

ఖిలా వరంగల్: అయోధ్యలోని శ్రీరామమందిర నిర్మాణం కోసం 1992 నుంచి కరసేవకుడిగా విశేషమైన సేవలందిస్తున్న రంగశాయిపేటకు చెందిన కొల్లూరి యోగానంద్ ఆదివారం అయోధ్యకు బయల్దేరాడు. ఈ క్రమంలో వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో యోగానంద్‌ను పలు పార్టీల నేతలు, సామాజిక సేవకులు గుండు పూర్ణచందర్, మండల పరశురాములు, మనోహర్, అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కపిల్‌కుమార్, మనోహర్, చిన్నారావు, దీనదయాల్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా చదరంగ పోటీలు



వరంగల్ స్పోర్ట్స్: వరంగల్ చదరంగ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలో గెలుపోటములు సహజమని, ఓడిన ప్రతీసారి పట్టుదలతో విజయం వైపు సాగాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారని టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా ర్యాంకింగ్ టోర్నమెంట్లు నిర్వహిస్తానని అన్నారు. శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్, అనీల్ పాల్గొన్నారు.

కాజీపేటలో కార్మిక భవన్‌కు కృషి

● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కాజీపేట రూరల్ : కాజీపేటలో రూ.10 లక్షలతో అన్ని వర్గాల కార్మిక యూనియన్లకు కార్మిక భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. బాపూజీనగర్ బ్రిడ్జి వద్ద ఆదివారం జరిగిన కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. అనంతరం ట్రేడ్ యూనియన్లు, కులసంఘాలు ఎమ్మెల్యేను సన్మానించాయి. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షుడు పోగుల జాక్సన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ రావుల సదానందం, కాంగ్రెస్ నాయకులు ఎండీ.అంకూస్, ఎస్.కె.అజ్గర్, అరుంధతి మాదిగ కుల సంఘం అధ్యక్షుడు విజయభాస్కర్, టెంట్‌హౌజ్ సంఘం కార్యదర్శి సర్వర్, కోశాధికారి సుధాకర్, రైల్వే పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు కె.సంగమయ్య, ట్రైసిటీ ఆటోయూనియన్ అధ్యక్షుడు బిక్షపతి, పేయింటర్స్ సంఘం అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్, ఇంపీరియల్ కాలనీ అధ్యక్షుడు పోగుల శ్రీనివాస్, కార్యదర్శి మాతంగి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

కాజీపేట : పట్టణానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం వరంగల్ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన దుపెల్లి రఘుతో కలిసి పలువురికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ హుస్సేన్, ఇప్ప శ్రీకాంత్, దువ్వ వీరేష్, కె.రమేష్, నికుంజన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి



నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న మోసెస్‌పాల్ ఆనంద్

హన్మకొండ చౌరస్తా: విద్యతోనే సామాజిక, ఆర్థిక, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ మోసెస్ పాల్ ఆనంద్ అన్నారు. హనుమకొండ లష్కర్ బజార్‌లోని విలియమకేరీ బాప్టిస్టు హైస్కూల్ ఆవరణలో నూతన భవన నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాథ, పేద, బడుగు, బలహీన వర్గాలకు అత్యున్నత విద్యను అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. అనంతరం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, బాప్టిస్టు మిషన్ ఆస్పత్రి హనుమకొండ సౌజన్యంతో ఉచితవైద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సీబీసీ చర్చి ప్రెసిడెంట్ టీ కిష్టోఫర్ రూబెన్, సెక్రటరీ టీ.విజయ్‌స్వరూప్, ఉపాధ్యక్షులు విల్సన్ వినయ్‌కుమార్, ఎన్ జాసన్‌ప్రసాద్, ఉపకార్యదర్శులు ధనియాల్ టి.మోసెస్, తేజరర్ కె.విద్యాకార్, ప్రవీణ్, లివింగ్‌స్టన్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



మేదరివాడ డ్రెయినేజీ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్స్‌ను పరిశీలిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీధర్

ఖిలా వరంగల్: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మట్టెవాడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ సూచించారు. ఆదివారం వరంగల్ అండర్‌బ్రిడ్జి నుంచి ఆర్టీఏ జంక్షన్, హంటర్ రోడ్డు, చింతల్ రోడ్డు, నర్సంపేట రోడ్డు, స్టేషన్ రోడ్డు, మేదరివాడ, చౌరస్తా నుంచి పోచమ్మమైదాన్ వరకు ప్రమాద స్థలాలను సిబ్బందితో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఫోర్ట్ రోడ్డుపై ప్రమాదకరమైన మ్యాన్‌హోల్‌ను సిమెంట్ వేసి మూసివేత కార్యక్రమాన్ని చేపట్టారు. మేదరివాడ ప్రమాదకరమైన మూలమలుపు డ్రెయినేజీ వద్ద అడ్డంగా సిమెంట్ డివైడర్స్ ఏర్పాటు చేసి ప్రమాదనివారణకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారులు ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ వాహనాన్ని నడిపాలని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, మద్యం తాగి వాహనాలను డ్రైవ్ చేయొద్దని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాశిబుగ్గలో పెట్రోల్ దొంగలు



ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌నుంచి పెట్రోలు తీస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు

కాశిబుగ్గ : నగరంలోని కాశిబుగ్గలో పెట్రోలు దొంగలు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. అర్ధరాత్రి ఇళ్ల ముందు పార్క్ చేసి ఉన్న బైకుల నుంచి పెద్ద ఎత్తున గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోలు దొంగతనం చేస్తున్నారు. శనివారం అర్ధరాత్రి 19వ డివిజన్ వివేకానంద కాలనీ బాలజ్యోతి హైస్కూల్ సర్కిల్ సమీపంలో ఓ ఇంటి ముందు ఉన్న బైక్ నుంచి ముగ్గురు వ్యక్తులు ఒక బైక్‌పై వచ్చి పెట్రోలు దొంగతనం చేస్తున్న ఘటన సీసీ కెమెరాలకు చిక్కింది. ఈ వీడియో ఆదివారం కాశిబుగ్గ వాట్సప్‌లలో వైరలైంది. గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. పోలీసులు కాశిబుగ్గలో సరిగా పెట్రోలింగ్ చేయడం లేదని దీంతో దొంగలు, పోకిరీలు రెచ్చిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు వీటిపైన దృష్టి పెట్టి అరికట్టాలని కోరుతున్నారు.

ఉర్సు బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు తీర్మానం



ఉర్సు బొడ్రాయిని పరిశీలిస్తున్న వేదపండితులు, కార్పొరేటర్ తదితరులు

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. వేదపండితులు వెలిదే యుగేందర్ శర్మ, అనంతమూర్తి శర్మ నిర్ణయించిన ముహూర్తం ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. ఉర్సులోని అన్నివర్గాల ప్రజలు, కుల సంఘాలు, యువజన సంఘాలు, కాలనీ కమిటీలు అందరి సమన్వయ సహకారంతో ముందుకు వెళ్తామని నిర్ణయించారు. అలాగే శివాంజనేయ స్వామి ఆలయం మహా కుంభాభిషేకం నిర్వహించాలని తీర్మానం చేశారు. ఆదివారం శివాంజనేయస్వామి ఆలయ ధర్మశాలలో గ్రామ పెద్దలు, కుల సంఘాలు, యువకులు సమావేశమయ్యారు. ఉర్సు బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన తదితర అంశాలపై అభిప్రాయాలు సేకరించారు. మార్చి 3న ఉదయం 10గంటలకు సమావేశం ఉంటుందని, అందరి ఆమోదంతో ఉత్సవాలు నిర్వహించాలని తీర్మానం చేశారు. సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి, వేదపండితులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాజయ్య మృతి దివ్యాంగులకు తీరని లోటు



రాజయ్య మృతికి కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దివ్యాంగ సంఘాల బాధ్యులు

విద్యారణ్యపురి: దివ్యాంగుల హక్కులకోసం నిరంతరం పోరాటం చేసిన నల్లెల రాజయ్య మృతి దివ్యాంగుల సమాజానికి తీరని లోటు అని దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్ అన్నారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో కవి, రచయిత నల్లెల రాజయ్య మృతికి హనుమకొండలోని అదాలత్ సమీపంలోని కాళోజీ సెంటర్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో సంతాపసభను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర బాధ్యులు సున్న నరసమ్మ, డాక్టర్ లక్కిరెడ్డి సత్యం, నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్, బాధ్యులు అంబటి రాజేందర్, బండి చక్రపాణి, సతీష్, బత్తిని రాజు, తిరుపతి, లింగుదారి రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, నీలం రాజు, అబ్దుల్ షబ్బీర్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

వరంగల్ చౌరస్తా : వరంగల్ రామన్నపేట బట్టల బజారులోని బాలానగర వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ముగిసాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుప్రభాత సేవ, నిత్యారాధన, సేవా కాలం, బాలబోగం నివేదన, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చక్రతీర్థం, పుష్పయాగం ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆల య ఈఓ ఏలపాటి రత్నాకర్‌రెడ్డి, చైర్మన్ శ్రీనివాసా చారి, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

'బురద జల్లే వైఖరి మార్చుకోవాలి'

హన్మకొండ: వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుడు రవీందర్ నాయక్‌పై కొంత మంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, బురద జల్లే వైఖరిని మార్చుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ నెహ్రూ చంద్ నాయక్, మాస్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు ప్రసాద్, సీఐటీయూ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదిర్శి యాదానాయక్ సూచించారు. విధుల్లో చేరి రెండు నెలలు కాకముందే రవీందర్‌నాయక్‌పై అప్పుడే విషం కక్కుతున్నారని వారు ఒక ప్రకటనలో మండిపడ్డారు. గడల శ్రీనివాస్ రావు డైరెక్టర్‌గా ఉన్న సమయంలో వక్రమార్గంలో సంపదకు అలవాటు పడిన కొందరు అవినీతి అధికారులు వారి ఆటలు ప్రస్తుతం సాగే పరిస్థితి లేకపోవడంతో నిజాయితీ కలిగిన గిరిజనుడైన రవీందర్ నాయక్‌ను ఆ పోస్టు నుంచి తప్పించేందుకు కుట్రలు పన్ని ఫేక్ ఆడియో సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిరాధార ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్న వారు వారి వైఖరిని మార్చుకోవాలని వారు హెచ్చరించారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన రంజిత్‌రెడ్డి



కేయూ క్యాంపస్: సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడిగా ఇటీవల నియమితులైన వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్రీ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో ఆదివారం మాఘ మాసోత్సవ వేడుకలను పురస్కరించుకుని చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలను ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు సాయి కృష్ణ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నిత్యం ఆలయాల సందర్శన, భక్తి భావం అనే అంశాలపై ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన వోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కూచిపూడి, భరత నాట్యం ప్రదర్శనల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ శర్మ, మణిదీప్, రవి, గంగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కమిటీ



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎంఎస్‌ఏ) సమావేశం ఆదివారం యూనివర్సిటీలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండు సురేష్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా ప్రణయ్‌కుమార్, భరత్, పల్లవి, సహాయ కార్యదర్శులుగా మహేందర్, రా జేందర్, శరత్‌లను ఎన్నుకున్నారు. డాక్టర్ సదాశివం కృష్ణ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు.

పైపులైన్ పగిలి తాగునీరు వృథా



కాశిబుగ్గ : గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ శివనగర్‌లో పైపులైన్ పగిలి తాగునీరు పెద్ద ఎత్తున వృథాగా పోతున్నాయి. గత కొన్ని నెలలుగా శివనగర్‌లో డక్ట్ అండ్ డ్రైవ్ నిర్మాణ పనులు ఆగుతు సాగుతూ ఉన్నాయి. ఈక్రమంలో తరుచూ తాగునీరు పైపులైన్ పగిలిపోతున్నాయి. దీంతో శివనగర్‌లో కొన్ని కాలనీలకు తాగునీరు సరఫరా నిలిచిపోతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తాగునీటి పైపులైన్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహిస్తూ నీటిని సరాఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సృజనాత్మకతను వెలికితీయాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీడైరెక్టర్ సందీప్‌రెడ్డి

వరంగల్ చౌరస్తా : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని, ఆ దిశగా ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చలన చిత్ర దర్శకుడు వంగా సందీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ అబ్బనికుంటలోని ప్లాటినం జూబ్లీ హైస్కూల్ పాఠశాల వార్షికోత్సవం 'రీజినల్ రిథమ్స్' ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందీప్‌రెడ్డి మాట్లాడుతూ తన విద్యాభ్యాసం ప్లాటినం జూబ్లీ స్కూల్‌లో జరిగిందన్నారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు. ఆగాఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ సంస్థ డైరెక్టర్ నూరొద్దీన్ ధమానీ మాట్లాడుతూ 7 దశాబ్దాలుగా ఆంగ్ల మాధ్యమంలో నగరవాసులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జగదీష్ పేచె మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరుకావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆగాఖాన్ సంస్థల ప్రతినిధులు డాక్టర్ సూజాత గడె, అమీన్ మందాని, ముఖి సాహెబ్, హుస్సేన్ లాలాని, కమాడియా సాహెబె, జమాతి ఖానా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు గేయాలు, నృత్యాలు, యాకరింగ్, స్కిట్స్ వంటి 20 అంశాల్లో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.

రామన్ హైస్కూల్‌లో వార్షికోత్సవం



నృత్యం చేస్తున విద్యార్థినులు

మడికొండ: కాజీపేట మండలం మడికొండ శివారులోని రామన్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిస్మా రాష్ట్ర కార్యదర్శి ఎన్. రమేష్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతో పాటు ఇతర నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తున్న రామన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. హైస్కూల్ కరస్పాండెంట్ రామినేని రాజేష్ కుమార్ మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను ఐఐటీయన్లుగా, డాక్టర్లుగా తయారు చేశామని పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవంతి, దిశా ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ పెసరు మాధురి, రాంగోపాల్‌రెడ్డి, డైరెక్టర్ పురుషోత్తమ్, వైస్ ప్రిన్సిపాల్ తౌఫిక్, తదితరురలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అబాకస్, వేదిక్‌మ్యాథ్స్ పోటీలు



పోటీలో గెలిచిన విద్యార్థులతో బిషప్‌బెరెట్టా స్కూల్ ఉపాధ్యాయులు

కాజీపేట రూరల్ : ఫాతిమానగర్‌లోని బిషప్‌బెరెట్టా హైస్కూల్‌లో ఆదివారం విశ్వం స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో హనుమకొండ టీఆర్‌ఎస్‌ఎంఎ (ట్రస్మా) ప్రెసిడెంట్ ఎం.సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే పోటీతత్వం పెంపొందించుకోవాలన్నారు. పోటీల్లో గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. బిషప్ బెరెట్టా స్కూల్ హెడ్‌మాస్టర్ జయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అబాకస్, వేదిక్‌లను నేర్చుకోవడం వల్ల జ్ఞాపకశక్తి చురుకుదనంతో పాటు భవిష్యత్‌లో పోటీపరీక్షలకు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో విశ్వం జోనల్ మేనేజర్ ప్రమోద్‌రెడ్డి, విశ్వం ఎడ్యుకేషన్ ఎడిటెక్ సొల్యూషన్ కంపెనీ సభ్యులు ప్రశాంత్, మణిదీప్, వాసవి ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్టు సభ్యుడిగా మధు



మధుకు నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న గట్టు మహేష్‌బాబు

దేశాయిపేట : ముషీరాబాద్ వాసవీ ఆర్యవైశ్య హైదరాబాద్ ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియమితులైన వైశ్య ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు మధును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజమౌళిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు రోడ్డు సమీపంలోని హాస్టల్ శాఖ కార్యాలయంలో ఆదివారం ఆర్య వైశ్య రాష్ట్ర నాయకుడు, వాసవి ఆర్యవైశ్య హాస్టల్ రాష్ట్ర కార్యదర్శి గట్టు మహేష్‌బాబు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. అనంతరం మధును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. మహేష్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యలో అత్యధిక మార్కులు సాధించిన పేద డిగ్రీ విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గోపాల్‌పూర్‌లో 'భోగ్ బండారో'



భోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ రమేష్

హన్మకొండ: సేవాలాల్ మహారాజు 285వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ గోపాల్‌పూర్‌లో ఆదివారం భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ ఆర్డీఓ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ ఒక గొప్ప సంఘసంస్కర్త అని, బాల బ్రహ్మచారి, ఆదర్శమూర్తి అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు ఈ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, సేవాలాల్ బంజారా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు జవహర్‌లాల్, ధారావత్ రాంచందర్ నాయక్, తెలంగాణ తహసీల్దార్ల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పూల్ సింగ్ చౌహాన్, 52 డివిజన్ కాంగ్రెస్ నాయకులు హరిబాబు, మాజీ సర్పంచ్ విజయబాయి, ప్రొఫెసర్ వీరన్న నాయక్, రాజు నాయక్, రాజారాం నాయక్, జవహర్ నాయక్, నవీన్ నాయక్, వెంకన్న నాయక్ పాల్గొన్నారు.